


# నవభూమి
## నల్లగొండ
అనుబంధం

03 ఏప్రిల్,2025 గురువారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


## హెచ్‌సీయూ భూముల

# వేలాన్ని ఆపాలి



**రామగిరి నవభూమి, :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపాలని, విద్యార్థుల మీద, యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున, జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ సలీం అన్నారు. సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గర ప్లకార్డులు, నల్లరిబ్బులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 400 ఎకరాల యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను విరమించాలన్నారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. వర్సిటీలో మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ విద్యార్థులు వీడియో వాంగ్మూలం ఇవ్వాలని చెప్పడం అభ్యంతరకరం, అప్రజాస్వామికం అన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ సీపీఎం మంగళవారం యూనివర్సిటీ గేటు దగ్గర ధర్నాకు పిలుపు ఇవ్వగా సీపీఎం నాయకుల ఇండ్ల మీదికి అర్ధరాత్రి వచ్చి అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రజా పోరాటాలను గౌరవిస్తామని ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు చిన్నపాక లక్ష్మీనారాయణ, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, కొండ అనురాధ, మండల కార్యదర్శి నలపరాజు సైదులు, పట్టణ, మండల కమిటీ సభ్యులు కోట్ల అశోక్ రెడ్డి, పోలే సత్యనారాయణ, గాదె నరసింహ, బొల్లు రవీందర్, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, భూతం అరుణ, సలివొజు సైదాచారి, కందుల అశోక్, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, కడతాల భూపాల్, బాణాల పరిపూర్ణ చారి, ఆంజనేయులు, పల్లె నగేశ్, కునుకుంట్ల ఉమారాణి, ఆవుల గిరి, శివ, జనార్ధన్, సర్వయ్య పాల్గొన్నారు.

## వాడపల్లి, అడవిదేవులపల్లిలో సన్నబియ్యం సరఫరాను

# ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ





## ప్రజాపాలన, పేదల పార్టీ కాంగ్రెస్ అని సన్నబియ్యం

# పంపిణీయే నిదర్శనం




**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 2:-** సన్న బియ్యం పేదలకు అందిస్తున్నామంటే పేదల పార్టీ కాంగ్రెస్ యేనని నిరూపించుకుంటున్నామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. బుధవారం సాయంత్రం మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో ప్రజాపంపిణీ వ్యవస్థ కింద సన్నబియ్యం పంపిణీని ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ అమిత్ లతో కలసి ప్రారంభించిన అనంతరం బిఎల్ఆర్ నిరుపేదలకు ఆసరాగా, ధనికులతో సమానంగా సన్న బియ్యం అందించాలన్న లక్ష్యంగా ప్రతిష్టాత్మక కార్యక్రమం సిఎం రేవంత్ రెడ్డి చేపట్టారన్నారు. ప్రతిపక్షాలు అసత్య ప్రచారం మానుకోవాలని ఆయన కోరారు. పేద ప్రజలందరికీ సన్న బియ్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ఎమ్మెల్సి కె.శంకర్ నాయక్ అన్నారు. కాంగ్రెస్ 70 ఏళ్ల నుండి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, ఆయన తెలిపారు. రాహుల్ గాంధీ కులగణన చేయించి బిసిలకు న్యాయం చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ పనులకు మద్దతు ఇవ్వాలని కోరారు. మిర్యాలగూడ పట్టణంలో 7,000 రేషన్ కార్డులు ఇచ్చామని కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఇందిరమ్మ కాలనీలో ఆరోగ్య ఉప కేంద్రం మరో అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, పౌరసరఫరాల డిప్యూటీ తహశీల్దార్ ఎండి.జావేద్, ఆర్ఐ టి.రామక్రిష్ణ, సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మహబూబ్ ఆలీ, పొదిల శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్రెడ్డి, గంధం రామకృష్ణ, కొమ్మన నాగలక్ష్మి, ఎండి.జాని క్రికెటర్, మోయిజ్, పొదిల వెంకన్న పాల్గొన్నారూ.



# భజరంగ్ దళ్ నూతన మండల, పట్టణ కమిటీల ఎన్నిక

## మండల కన్వీనర్‌గా కాముని మనోజ్



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 02** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారం మండల పట్టణ బజరంగ్దళ్ సర్వసభ్య సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వహిందూ పరిషత్ మండల శాఖ అధ్యక్షులు కటకతుకారం జిల్లా గోసంరక్షణ వల్ల దుర్వాసులు ఆధ్వర్యంలో నూతన మండల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల కన్వీనర్ గా కాముని మనోజ్, కో కన్వీనర్ గా దేవర కాశి, పట్టణ అధ్యక్షులుగా దోర్నాల సతీష్, ఉపాధ్యక్షులుగా కస్తూరి అనిల్, ప్రధాన కార్యదర్శిగా సీత మణికంఠ, కోశాధికారిగా గడ్డం మహేష్, సహాయ కార్యదర్శిగా పున్న సాయికిరణ్, సభ్యులుగా చిలువేరు ఓం ప్రకాష్, పూర్ణ శివ ,మద్ది నితిన్ రెడ్డి, రుద్ర భార్గవ్, గడ్డం సాగర్, చిట్టి మల్ల రాంప్రసాద్, ఉదయ్ నిఖిల్, తవటం ఉమాకాంత్ చిలువేరు నరేందర్ వడ్లకొండ మల్లేష్, పున్న ప్రసాద్, బుగ్గరాజు డబ్బికా రాహుల్ జోగు ఉమా మహేష్ పెండం సుబ్రహ్మణ్యం, సూరపల్లి రజనీకాంత్, గంజి నరేందర్, గుండేటి రవిశంకర్, మెరుగు విజయ్, భోగభాలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తుల హెల్ప్ డెస్క్‌ను పరిశీలించిన ఎంపిడిఓ శర్మ





**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 2:-** రాజీవ్ యువ వికాస్ పథకానికి మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలోనీ హెల్ప్ డెస్క్ లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ముమ్మరంగా జరుగుతున్నది. హెల్ప్ డెస్క్ పని తీరును ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ పరిశీలించారు. దరఖాస్తు దారుల నుండి కావాల్సిన పత్రాలు సక్రమంగా ఉన్నాయా లేవా అని చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అర్హులు రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట సూపరింటెండెంట్ పి. కరుణాకర్ రావు ఉన్నారు.

# పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో గట్టుప్పల్‌లో చలివేంద్రం ఏర్పాటు

**గట్టుప్పల్, నవభూమి, :** గట్టుప్పల్ మండల పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్ర చౌరస్తాలో బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రంను మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి సందర్భంగా మండల కేంద్రానికి ఇతర గ్రామాల నుండి వచ్చే ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పద్మశాలి సంఘం సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో చండూరు మాజీ ఎంపీపీ అవ్వారి గీతాశ్రీనివాస్, ఎస్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చెరుపల్లి భాస్కర్, పారిశ్రామికవేత్త ఇడం శ్రీనివాస్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు పున్న కిశోర్, ఉపాధ్యక్షుడు తిరందాసు రాములు, కార్యవర్గ సభ్యుడు చెరుపల్లి సత్తయ్య, శివాలయం అధ్యక్షుడు మాధగాని సత్తయ్య, పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షుడు కర్నాటి వెంకటేశం పాల్గొన్నారు.

## వాడపల్లి, అడవిదేవులపల్లిలో సన్నబియ్యం సరఫరాను

# ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ







**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 2:-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ దామరచర్ల మండలం వాడపల్లి గ్రామంలో అడవిదేవులపల్లి మండల కేంద్రంలో బుధవారం ప్రారంభించి లబ్ధిదారులకు సన్నబియ్యం కిట్లను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ పాల్గొన్నారు. నూతనగా ఎన్నికైనందున వారికి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ నిరుపేదలకు ఆసరాగా ఉండేందుకు రేషన్ లో ఇస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని ప్రజలు తినడానికి అనుగుణంగా లేక బియ్యం తప్పు దారి పట్టించి కొందరు దందాలు చేసి డబ్బులు పోగుచేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వ ధనం వృథా అవ్వడమే కాక నిరుపేదలకు ఎలాంటి ఉపయోగం లేకుండా ఉందనే ఉద్దేశంతో పేదల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని మరోసారి నిరూపించిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేతృత్వంలో ప్రజా పాలన ప్రతీ ఒక్కరి సంక్షేమం కోసం సాగుతుందన్నారు. ఈ సందర్భంగా పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రేషన్ కార్డు కలిగిన ప్రతీ ఒక్క నిరుపేద కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ జవహర్లాల్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డి. స్కైల్యాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, సిద్ధూనాయక్, నాగునాయక్, నాయకులు డి.రవితేజ, బ్రదర్స్ పాల్గొన్నారు.

## నల్లమల అడవిలో సేవా కార్యక్రమం

# విద్యుత్ ఉద్యోగుల సంకల్పం

◆ **మిర్యాలగూడ ఉద్యోగులు, నేత మారం శ్రీనివాస్**



**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 2:-** నల్లమల అడవుల్లో నివసిస్తున్న చెంచు గిరిజన కుటుంబాలకు మద్దతుగా విద్యుత్ శాఖ ఉద్యోగులు ముందుకొచ్చారు. విద్యుత్ బీసీ రాష్ట్ర నాయకులు, సామాజికవేత్త మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ నుండి ప్రత్యేక సేవ బృందం ఏర్పడి, నల్లమల అడవుల్లో ఒక రోజు కార్యక్రమంలో భాగంగా కొల్లం చెంచుపెంటకు చేరుకున్నారు. అమరాబాద్ రిజర్వు ఫారెస్ట్ పరిధిలోని ఈ ప్రాంతంలో గిరిజన కుటుంబాలు మౌలిక వసతుల లేకుండా జీవనం సాగిస్తున్న సంగతి తెలుసుకుని, విద్యుత్ శాఖ రెవెన్యూ విభాగం ఉద్యోగి కళ్లెం శ్రీనివాస్ రెడ్డి తీసుకున్న ప్రోత్సాహంతో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. బాధ్యతగా ముందుకు వచ్చిన విద్యుత్ ఉద్యోగులు ప్రతి కుటుంబానికి దాదాపు ?5,000 పై విలువైన వంటకు సంబంధించిన స్టీల్ సామాన్లు, బిందెలు, బకెట్లు, గిన్నెలు, చేనేత దుస్తులు, దుప్పట్లు అందజేశారు. సేవా కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, బంగారు రవికుమార్, మల్లోజు పాండురంగ, ఎక్కల శెట్టి కృష్ణ, కుక్కల సతీష్, రాజశేఖర్, కుసుమ విజయ, రాధిక, అరుణ్ కుమార్, గడేరాజు వెంకటేష్, సర్వేశ్వర్, అశోక్, భాస్కర్, అరుణ్ కుమార్, కుసుమ విజయ, గూడూరు శ్రీలత, రామకృష్ణ, గుడిసెల ప్రభాకర్, నాగరాజు, కోటేష్, బాలు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



**తిరుమలగిరి, నవభూమి, ఏప్రిల్ 02,** సూర్యాపేట జిల్లా: తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో లయన్ కాకి వెంకట రెడ్డి జన్మదినం సందర్భంగా సుందరయ్య కాలనీలో కటారి నరసింహ అనే వ్యక్తి అకస్మాత్తుగా యాక్సిడెంట్ లో చనిపోవడం జరిగినది వారి కుటుంబము చాలా పేద కుటుంబం కావున వారికి ఒక కుమార్తె కలదు ఆ పాప పేరు మీద 5016 రూపాయలు పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ చేయడం జరిగినది. మరియు కాసర్ల జయేంద్ర సింహరెడ్డి జన్మదిన సందర్భంగా 2000 రూపాయలు లయన్ పద్మా రెడ్డి 2000 లయన్ జలగం రామచంద్రన్ గౌడ్ 1000రూపాయలు మొత్తం 10016 రూపాయలు పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్లు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో లో పలుకొన్న లయన్ క్లబ్ సభ్యులు అధ్యక్షుడు లయన్ సోమేష్ , కార్యదర్శి లయన్ గణేష్ , కోశాధికారి లయన్ రమేష్ ,లయన్ రామచంద్రన్ గౌడ్ , లయన్ పద్మారెడ్డి ,లయన్ కాకి వెంకటరెడ్డి ,లయన్ సుందర్,లయన్ బుక్కశ్రీను,లయన్ అయిత శ్రీను ,లయన్ గిరిగౌడ్

## ఆగి ఉన్న ట్రాక్టర్లు ఢీకొని ఆటో డ్రైవర్ మృతి

### పెన్‌పహాడ్ ఎస్సై కస్తాల గోపికృష్ణ వెల్లడి



**పెన్‌పహాడ్ ప్రతినిధి ఏప్రిల్ 2 (నవభూమి)** మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామ శివారులో రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో చిన్న ప%శీ%గు జనార్ధన్ తండ్రి రాములు వయసు 36 సంవత్సరాలు అను అతను తన ఆటోలో పోనుగోడు నుంచి సూర్యాపేట వైపుకు వెళుతుండగా మార్గ మధ్యలో సింగారెడ్డి పాలెం గ్రామం చివరికి రాగానే రోడ్డు పైన ట్రాక్టర్ డ్రైవర్ అయినా చింతకాయల బాలకృష్ణ అను అతను తన డాక్టర్ కు ముందస్తుగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా ఆజాగ్రత్తగా రోడ్డుపై ట్రాక్టరు నిలపగా చిన్నపంగు జనార్దన్ యొక్క ఆటో అదుపు తప్పి ట్రాక్టర్ ట్రాలీ కి వెనుక 8 వైపు ఢీ కొట్టగా జనార్ధన్ అక్కడికక్కడే మరణించినాడు అని తన భార్య అయిన లక్ష్మి ఫిర్యాదు ఇవ్వగా ఎస్సై గోపికృష్ణ గారు కేసు నమోదు చేయనైనది

## భూదాన్ పోచంపల్లిలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**భూదాన్ పోచంపల్లి, నవభూమి,** : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం అమ్మాలనుకోవడాన్ని నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లిలో నాయకులు ప్రభుత్వ దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. విద్యార్థులపై అక్రమంగా బనాయించిన అక్రమ కేసులను ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వరంగ సంస్థలు, ప్రభుత్వ భూములను ప్రభుత్వం పరిరక్షించాలి. కానీ ప్రభుత్వం వాటిని అభివృద్ధి పేరుతో అమ్మకాలు జరపవద్దని అన్నారు. భూమి అమ్మకాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు మంచాల మధు, నాయకులు బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, జంగారెడ్డి, పాండురంగారెడ్డి, అనసూయ, సాయి, వెంకటేష్, శ్రీరాములు, సోమయ్య పాల్గొన్నారు.



### పంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన

# వాగ్ధానాన్ని అమలు చేయాలి

**రామగిరి నవభూమి,** : గడిచిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన వాగ్ధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు సుధాకర్ డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతన వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా బ్యాంక్ అకౌంట్ లోనే వేతనాలు జమ అయ్యేలా చూడాలని అలాగే పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలన్నారు. బుధవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నల్లగొండ జిల్లా కేంద్రంలో పొన్న అంజయ్య అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పెరిగిన ధరలతో, చాలీచాలని వేతనాలతో అవికూడా సకాలంలో రాక గ్రామ పంచాయతీ కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా ఇస్తామన్న వేతనాలు కార్మికుల ఖాతాలో కాకుండా కార్యదర్శులు డ్రా చేసి ఇస్తున్నారని దీనివల్ల వేతనాలు దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందన్నారు. యూనియన్ జిల్లా కార్యదర్శి సీహెచ్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రజా పాలనలో



పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించాలని, అర్హత కలిగిన వాళ్లను పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా అమలు చేయాలని కోరారు. ప్రత్యేక అధికారుల పాలనలో కార్మికులను వేధింపులను గురి చేస్తున్నారని వేధింపులు ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 7న ఎంపీడీఓ ఆఫీసుల ముందు, 16న కలెక్టరేట్ల ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే ఏప్రిల్ 19 తర్వాత ఎప్పుడైనా నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతపాక వినోద్ కుమార్, జిల్లా నాయకులు తిరిగి ఎల్లేశ్, గండమల్ల ఆశీర్వాదం, పి.సర్వయ్య, ఎండీ.జహీర్, కోటయ్య, కె.నరసయ్య, కె.మంగారెడ్డి, పాలడుగు చంద్రయ్య, ఎర్ర అరుణ, లింగయ్య, రాము, నరసింహ, ఎల్లయ్య పాల్గొన్నారు.

### భూదాన్ పోచంపల్లిలో

# చేనేత కార్మికుల ధర్నా

**భూదాన్ పోచంపల్లి, నవభూమి,** : జియో ట్యాగ్ కలిగిన కార్మికులందరికీ త్రిఫ్ట్ ( చేనేత పొదుపు ) పథకంలో వీవర్స్ అనుబంధ కార్మికులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లిలో చేనేత నాయకులు, కార్మికులు బుధవారం ధర్నా నిర్వహించారు. అధికారులు విచారణ చేసిన ఇండ్లలో ఒకరి పేరు ఉండి మరొకరు పేరు లేకపోవడం పట్ల కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మగ్గం ఉండి జియో ట్యాగ్ లేని కార్మికులను గుర్తించి వారికి జియో ట్యాగ్ నంబర్ ఇచ్చి పొదుపు పథకం వర్తింపచేయాలన్నారు. చేనేత కార్మికులందరికీ పూర్తి న్యాయం జరిగిన తర్వాత ఆర్డీ -1, ఆర్డీ -2 ఫారం బ్యాంకులకు పంపాలని తెలిపారు.అర్హుల జాబితాను నోటీసు బోర్డుపై ప్రదర్శించాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించన యెడల ఈ నెల 4వ తేదీన నిరవధిక దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ మేరకు జిల్లా చేనేత ఔళి శాఖ డీఓ రాజేశ్వర్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. డీఓ స్పందిస్తూ అర్హులైన చేనేత కార్మికులందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత జన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చింతకింది రమేశ్, జిల్లా అధ్యక్షుడు కర్నాటి పురుషోత్తం, అఖిలపక్ష కమిటీ నాయకులు చిక్క కృష్ణ , కోడి బాలనరసింహ, గంజి బసవలింగం, మిరియాల కృష్ణమూర్తి, మంగళపల్లి





శ్రీహరి, భారత భూషణం, మహేందర్, సీత, కృష్ణ, కార్మికులు పాల్గొన్నారు.